94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 25, పేజీలు 4 వేల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 12- ఆదివారం 18 మార్చి, 2018

## జనసేన సమన్వయకర్తగా మాదాసు గంగాధరం



**రాజధాని ప్రతినిధి అమరావతి :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. తన పార్టీ సమన్వయకర్త కాంగ్రెస్ సీనియర్ నేత మాదాసు గంగాధరాన్ని నియమించారు. ఈ విషయాన్ని ఆ పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతమయ్యేలా మాదాసు సమన్వయ బాధ్యతలు చేపడతాని తెలిపింది. పార్టీ ఆవిర్భవించి నాలుగేళ్లయిన సందర్భంగా గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలోని మైదానంలో బహిరంగ సభ నిర్వహించాలని పవన్ ఇదివరకే నిర్ణయించారు. ఇందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన నిర్ణయించిన నేపథ్యంలో... ఈ బహిరంగ సభ ద్వారా తన భవిష్యత్ కార్యాచరణను వెల్లడిస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## రాయపూడి పంచాయతీ సభ్యుల నాగార్జునసాగర్ విహారయాత్ర

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** తుళ్ళూరు మండల రాయపూడి పంచాయతీ కార్యదర్శి అధ్వర్యంలో గ్రామంలోని పాలకవర్గం ఏర్పడి ఐదేళ్లు ముగియడంతో సర్పంచి, వార్డు మెంబర్‌లు, ఎంపీటీసీ సభ్యుడు, పంచాయతీ సిబ్బంది అందరు కలిసి బస్సులో నాగార్జున సాగర్‌కు విహార యాత్ర బయలుదేరారు.


## నేడు సమ్మక్క, సారక్క ఉత్సవం



**రాజధాని ప్రతినిధి,అమరావతి :** మండలకేంద్రమైన తుళ్ళూరు శివార్లలోని తాన పాతి చెరువు వద్ద సమ్మక్క సారక్క సంభరం ఆదివారం జరుగనుంది. ప్రతి ఏటా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వీటిని నిర్వహిస్తారు. ఉత్సవంలో పాల్గొన్న వేలాది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.

# బీజేపీతో కలిసి నడుస్తాం..

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** బీజేపీపై తన వైఖరేంటో వైఎస్సార్ కాంగ్రెస్ చెప్పేసింది. తమ మద్దతు బీజేపీకేనని, తాము ఆ పార్టీతోనే ఉంటామని చెప్పకనే చెప్పింది. ఇలా అంటూనే విచిత్రంగా కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవుతోంది. ప్రధాని మోడీపై తమకు అపార విశ్వాసం ఉందని అంటూనే ప్రభుత్వంపై మాత్రం అవిశ్వాసం పెట్టి తీరుతామని చెబుతోంది. జాతీయ న్యూస్ చానల్ 'ఇండియా టుడే'లో సీనియర్ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయ్ నిర్వహించిన చర్చలో పాల్గొన్న వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ విధానం చాలా స్పష్టంగా ఉందని, ఏపీకి హోదా ఇచ్చే వారికే మద్దతు ఇస్తామని పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు

తాము అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇస్తోంది కదా, మరి ఆ పార్టీతో కలుస్తారా? అన్న రాజ్‌దీప్ వ్యాఖ్యలను విజయసాయి కొట్టిపడేశారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, కాబట్టి ఆ పార్టీని నమ్మలేమని పేర్కొన్నారు. బీజేపీ మాత్రమే హోదా ఇవ్వగలదని, మోదీ తమ డిమాండ్‌ను అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని ఎంపీ వివరించారు. బీజేపీతో టీడీపీ తెగదెంపులు చేసుకుంటే ఆ పార్టీతో వైసీపీ జత కడుతుందా? అన్న ప్రశ్నకు విజయసాయి మాట్లాడుతూ.. హోదా ఇస్తామన్న వారితో కలిసి నడవడమే తమ విధానమని, ఈ విషయాన్ని జగన్ స్పష్టంగా పేర్కొన్నారని స్పష్టం చేశారు. కాగా, మోడీపై అంత విశ్వాసం ఉన్నప్పుడు ఆయన సర్కారుపై అవిశ్వాస తీర్మానం ఎందుకు పెడుతున్నారంటూ ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి.

### రండి..రండి... పదవులు ఇస్తాం

# టీడీపీ బంపరాఫర్!



**రాజధాని ప్రతినిధి,అమరావతి :** మరో వారంలో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఏపీలో ఎన్నిక జరిగే మూడు స్థానాల్లోనూ విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బహిరంగ బంపరాఫర్ ఇచ్చినట్టు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. మూడు స్థానాల్లో గెలుపొందాలంటే టీడీపీకి మరో ఇద్దరు ఎమ్మెల్యేల అవసరం ఉంది. దీంతో పాటు ప్రతి ఒక్కరూ రెండో ప్రాధాన్యతా ఓట్లను సరిగ్గా వేస్తే, ముగ్గురు టీడీపీ అభ్యర్థులు గెలుపొందే అవకాశం లభిస్తుంది.

దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి ఇద్దరిని ఫిరాయించేలా చూడాలని భావిస్తున్న టీడీపీ నేతలు బేరసారాలు మొదలు పెట్టారన్నది సామాజిక మాధ్యమాల్లో సాగుతున్న ప్రచారం. ఎవరైనా వైసీపీ నుంచి ఫిరాయించేందుకు ముందు వస్తే వారికి బీజేపీ మంత్రులు కామినేని, పైడికొండల, ఖాళీ చేసిన వైద్య, దేవాదాయ శాఖలు అప్పగించేందుకు సిద్ధమని కూడా టీడీపీ సీనియర్లు సంకేతాలు వదులుతున్నారు. ప్రస్తుతం రాజ్యసభ ఎన్నికలకు పోటీ చేయాల్సిన టీడీపీ అభ్యర్థులు ఎవరన్న విషయమై కసరత్తు సాగిస్తుండగా, ఈ తరహా వార్తలు వైరల్ అవుతుండటం గమనార్హం.

### జర్నలిస్టులకు మొండిచేయిపై

## సీనియర్ జర్నలిస్టు ఆగ్రహం

**రాజధాని ప్రతినిధి, వెలగపూడి :** ఈ ఏడాది బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి నిదులు కేటాయించలేదని పలు జర్నలిస్టు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఎన్నోసార్లు ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రాలు అందించి తమ గోడు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. విశ్రాంత పాత్రికేయులకు పింఛన్, సీనియర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్‌కార్డులు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్టు కె.పాండురంగారావు డిమాండు చేశారు. ట్రిపుల్ బెడ్‌రూమ్ గృహాల ప్రతిపాదనను అమలు చేయాలని ఆయన కోరారు. రాజధాని ప్రాంత పాత్రికేయులకు రాజధానిలోనే స్థలాలు ఇవ్వాలని స్థానిక పాత్రికేయులు కోరుతున్నారు.

## చంద్రబాబుపై మండిపడ్డ ఎమ్మెల్యే రోజా



**రాజధాని ప్రతినిధి అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా వ్యతిరేకి అని వైసీపీ ఎమ్మెల్యే రోజా అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఆడపిల్లలందరికీ సెల్ ఫోన్లు కొనిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని అన్నారు. చంద్రబాబు మానిఫెస్టో ఒకసారి అందరూ చూడాలని, చదువుకునే ఆడపిల్లలకి ఐప్యాడ్లు ఇస్తామని, అవి వారి చదువుకు ఉపయోగపడతాయని అన్నారని, మహిళలకు ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తామని ఎన్నో వాగ్దానాలు చేశారని రోజా చెప్పారు. ఇటువంటి మాటలు కేవలం ఓట్ల కోసం మహిళలను మోసం చేయడానికే చెప్పారని అన్నారు. ఏపీ బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని, మహిళలకు బడ్జెట్లో ప్రవేశపెట్టింది శూన్యమని చెప్పారు. మహిళలకు అన్యాయం చేయడమే కాకుండా మహిళ దినోత్సవం నాడు చంద్రబాబు ఓ ట్వీట్ చేశారని అన్నారు. అది పుండు మీద కారం చల్లినట్లు ఉంటుందని చెప్పారు.'మహిళా సాధికారతకు మా ఇల్లే ఉదాహరణ.. సేవా రంగంలో 24 గంటలు నేను బిజీగా ఉంటాను.. వ్యాపారాన్ని నా భార్య సమర్థవంతంగా నిర్వర్తిస్తారు. ఇప్పుడు మా కోడలు కూడా వ్యాపార బాధ్యతలు చూసుకుంటోంది. నేను మా అబ్బాయి ఆర్థికంగా వారి మీద ఆధారపడుతున్నామంటే అర్థం చేసుకోండి వారి సమర్థత'.. అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారని రోజా అన్నారు. 'ఎంత చౌకబారుగా ఉంది ఈ ట్వీటు.. చంద్రబాబు తాను బాగుంటే రాష్ట్రం అంతా బాగుందని అనుకుంటున్నారు. ఈ రోజు తన కొడుకుకి మంత్రి ఉద్యోగం ఇచ్చేసి రాష్ట్ర యువత అందరికీ ఉద్యోగాలు వచ్చేశాయనుకుంటున్నారు. వారింట్లో సాధికారత వచ్చేసింది కాబట్టి రాష్ట్రం అంతా సాధికారత వచ్చేసిందనడానికి సిగ్గు పడాలి. ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలను పారిశ్రామికంగా ఎదిగేలా చేస్తామని, వ్యాపారస్తులుగా చేస్తామని చెప్పిన చంద్రబాబు.. నేడు తన ఇంట్లోని ఇద్దరు మహిళలను మీ బినామీ డబ్బుతో అలా చేశార'. అని రోజా ఆరోపణలు చేశారు. ఇది మహిళా సాధికారతా? అని ప్రశ్నించారు.

## కోర్టుకు హాజరుకాను: ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు :** ఎస్పీ రామకృష్ణ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. బెట్టింగ్ కేసు విచారణకు హాజరయ్యే ప్రసక్తే లేదని.. కోర్టుకు హాజరుకానని స్పష్టం చేశారు. పొలిటికల్ మైండ్ గేమ్‌ను అడ్డుకుంటానన్నారు. ఆధారాలుంటే కేసులు నమోదు చేసుకోండని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ఓఎస్డీ విఠలేశ్వర్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజాపోరాటాలతో అక్రమ కేసులను అడ్డుకుంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు.



జనవాహిని పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ రప్మాతున్నిసా 300 మందికి అన్నదానం పంపిణీచేస్తున్న దృశ్యం



ప్రత్యేక హోదా కోసం ఢీల్లీలో ధర్నా చేస్తున్న డాక్టర్. షేక్ మహబూబ్


చెలరేగుతున్న కాషాయ దళాలు 2లో

సిరియాలో ఆగని నరమేథం 3లో

కలల సాకారానికి విఘాతం 4లో

సచివాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం 4లో

# రాయపూడి హైస్కూలులో అవకతవకలు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాయపూడి శ్రీకృష్ణదేవరాయలు హైస్కూలులో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉన్నత విద్యాపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు పరీక్షలలో కాపీ సంస్కృతిని పోత్సహిస్తున్నారని, విజయ్ అనే ఉపాధ్యాయుడు 2 ఏళ్లుగా బోధన చేయకుండా విద్యార్థులకు టెస్టుబుక్స్‌కు బదులు గైడ్‌లను ప్రోత్సహిచటంతో విద్యార్థులకు సబ్జెక్టుపై పట్టులేకుండా పోతుందని వారు వాపోతున్నారు. నిరంతరం ఆయన ఫోనులో మాట్లాడుతూ విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు.

ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో పాత పుస్తకాలు అమ్ముకోవటం, ఆయా జీతాన్ని స్వాహాచేసి పిల్లలచే పాఠశాల ప్రాంగాణాన్ని శుభ్రంచేయించడమే కాకుండా, స్కూలులోని సామాగ్రిని సొంత అవసరాలకు తీసుకెళ్లడం (ఫోన్, ఫ్యాన్లు, వాటర్ క్యాన్సు, కంప్యూర్ ల్యాబ్‌ను మూసివేసి, నెట్‌కనెక్షన్‌ను తీసివేయటం హిందీ, సర్టిఫికెట్లు రూ.2000లకు అమ్ముకోవటం వంటి పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తూ, తప్పుడు రసీదులు తయారుచేసి, రికార్డులను తారుమారు చేయటం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. టీచర్లలలో ఐక్యత లేనికారణంగా విద్యాభోధన సరిగ్గా జరగటంలేదని, తెలిసీ తెలియని వయస్సులో ఆకతాయి పిల్లలు గోడలపై తప్పుడు రాతలు రాసినా వారిని వారించకుండా వెనకేసుకు రావడంతో భావిభారతం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. టీచర్లకు దిశానిర్దేశనం చేయాల్సిన ప్రధానోపాధ్యాయుడు వారిని నియంత్రిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. ఇక్కడి విద్యార్థులకు ఇంగ్లీషు, సైన్సు , సోషల్ సబ్జెక్టుల సంగతి అటుంచితే కనీసం తెలుగు చదవటం, రాయటంకూడా రావట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించి సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించడానికి కృషిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉగాది శుభాకాంక్షలు



# రాజధాని వార్తలు
కలం


## కీలక రంగాలకు అరకొర కేటాయింపులు

లోటు బడ్జెట్ పైగా కేంద్రం సహాయసహకారాలు ఏమాత్రం లేకున్నా రూ.1,91,063కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఘనంగానే ప్రకటించింది నవ్యాంధ్ర ప్రభుత్వం. అయితే ప్రతిపాదలకు తగ్గట్టు నిధుల సమీకరణ, బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లను గ్రాంట్ ఇన్‌ఎయిడ్ కింద్ర చూపడం ప్రశ్నార్ధకంగా మారింది.రాష్ట్రంలో అన్నదాతలు గడ్డుపరిస్థితుల్లో ఉన్నారు. నాలుగేళ్ల క్రితం ప్రకటించిన రైతు రుణమాఫీ రూ. 84 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో ఈ ఏడాది 12,352 కోట్లు కేటాయించారు.దీనిలో రైతురుణాలకు ఎంత ? ఎరువులసబ్సిడీ, మద్దతు ధర, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ఏమాత్రం ఖర్చుచేస్తారోతెలియదు. ఇప్పటికే రాజధాని ప్రాంతంలో రైతులు, రైతుకూలీలు నానా అవస్థ పడుతున్నారు. రాయలసీమ జిల్లాలో కందిరైతులకు మద్ధతు ధర లభించడం లేదని తీవ్ర ఆవేదనచెందుతున్నారు. కోస్తా ప్రాంత ఆయకట్టు రైతులకు నీరందని పరిస్థితి. ఏది ఏమైనా బడ్జెట్ కేటాయింపుల్లో రైతులకు ఆపన్న హస్తం అందించేందుకు మరిన్ని నిధులు కేటాయిస్తే బాగుండేదని వ్యవసాయ రంగ ప్రముఖులు అసంతృప్తి చెందుతున్నారు. తిండి తర్వాత మనుష్యులందరికీ కావాల్సిన అవసరం గుడ్డదే.. అంటే చేనేతదే... రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అతిపెద్దం రంగం చేనేతదేనని ప్రభుత్వం గుర్తించకపోవడం ఘోరం.పుష్కరం క్రిందట రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 350కోట్లు కేటాయించగా ఈ ఏడాది మాత్రం కేవలం రూ. 42 కోట్లకు కుదించడం చేనేత కార్మికులకు మింగుడు పడటంలేదు. ఎన్నికల ముందు చంద్రబాబు చేనేత కుటుంబాలకు పెద్దకొడుకునై రూ.1000 కోట్లు కేటాయిస్తానని మరో వెయ్యికోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని దారుణంగా మోసచేయడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో చేనేత కార్మికులు ఉన్నారు. జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్‌కు కూడా వారు తమ ఆవేదన వ్యక్తంచేయడం, వారికి న్యాయం చేస్తానని అభయం ఇవ్వడం జరిగినా ఏమాత్రం పట్టించుకోకపోవడం ఆ కుంటుంబాలను తీవ్ర నిరాశానిస్పృహలకు గురిచేస్తోంది. పోలవరాన్ని కేంద్రం కట్టించాల్సి ఉండగా, రాష్ట్రం కేటాయింపులు జరపడం, అదీఒక్కసారే రూ. 9 వేల కోట్లు ప్రకటించడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఎందుకంటే నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టిందే తొమ్మిదివేలకోట్లు. అయితే కేంద్రానికి ఈ బాధ్యత అప్పజెప్పి కీలక రంగాలకు ఈ మొత్తాన్ని కేటాయిస్తే రాష్ట్రం ప్రగతిపథాన నిలుస్తుందనడంలో సందేహంలేదు. ఉద్యోగస్తులకు అరియర్స్ ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకుకారణం ఎన్‌జీఓ సంఘాల నాయకులే. వారు ప్రభుత్వానికి మద్దతుపలుకుతూ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారు. దీనిపై అశోక్‌బాబు మాట్లాడుతూ తరచూ వేతనసంఘ సిఫార్సులను అమలు చేయమని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి వద్దకు వెళుతుంటే విషయాలు తెలుస్తున్నాయని అసలే లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రం కేంద్రంకూడా చిన్నచూపుతో వ్యవహరిం చడంతో ఆర్థికంగా అనేక కష్టాలను ఎదుర్కొంటున్నామని చెప్పడం గుర్తించాలి. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు విదేశాలకు ఎన్నిసార్లు వెళ్లారు ? ఎంత దుబారా ఖర్చులు చేస్తున్నారో ఎన్‌జీవో సంఘం నేతలు ప్రశ్నించకపోవడం ఉద్యోగులపాలిట శాపంగా మారుతోంది. మరోసారి బడ్జెట్ కేటాయింపుల్లో పూర్తిగా మోసపోయింది జర్నలిస్టులే.. పురపాలక మంత్రి నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్‌తో మాట్లాడి కమిటీని ఏర్పాటు చేసి ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని సమాచారశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు వారం రోజుల క్రితం జర్నలిస్టు నేతలతో చెప్పారు.మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు నెలకు రూ. 3వేలు పింఛన్ అందచేస్తామని వాగ్దానం చేసి బడ్జెట్‌లో మొండి చేయి చూపడం వారికి మింగుడు పడటం లేదు. ఇప్పటికైనా ఆర్భాటాలకు మంగళంపాడి అన్ని రంగాలకు ప్రాధాన్యతలను ఇచ్చి ప్రతిరూపాయిని సద్వినియోగం చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు.

## రాజధాని ప్రభుత్వ నగర హౌసింగ్ ప్రాజెక్టులపై సమీక్ష




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** అమరావతి రాజధాని ప్రభుత్వం నగరంలో చేపట్టిన హౌసింగ్ ప్రాజెక్టులపై ఏపీసీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ సమీక్షించారు. విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయా ప్యాకేజీలపై సంబంధిత అధికారులు, ప్రతినిధులతో చర్చించారు. ప్యాకేజ్-1లో ఎమ్మెల్యేలు, ఆలిండియా సర్వీసు అధికారులు నివాసాలను ఎన్‌సీసీ, ప్యాకేజ్-2లో ఎన్జీఓల నివాసాలను ఎల్ అండ్ టీ,ప్యాకేజ్-3లో గజిటెడ్ అధికారులు, క్లాస్-4 ఉదోయగుల నివాసాలను షాపూర్జీ పల్లోంజీ సంస్థలు నిర్మిస్తున్నాయి. అధికారులు ఆయా ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నిర్ణీత సమయంలో నిర్మాణాలు జరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ప్రసుత్తం ఫైలింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఏప్రిల్ చివరిలోగా అన్ని రకాల అనుమతులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు. మూడు ప్యాకేజీలకు సంబంధించిన ఎన్‌సీసీ, ఎల్ అండ్,టీ, షాపూర్జీ-పట్లోంజీ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు, అధికారులు, పీఎంసీల ప్రతినిధులు హాజరయ్యారు.




### కమ్యూనిస్టుల పతనంతో

# చెలరేగుతున్న కాషాయ దళాలు


లెనిన్


మహాత్మాగాంధీ


అంబేద్కర్


పెరియార్


బోస్

త్రిపురలో 25 ఏళ్ల నుంచి కొనసాగుతున్న కమ్యూనిస్టు ( సీపీఎం) ప్రభుత్వాన్ని కూలగొట్టిన బీజేపీ తన మతోన్మాదాన్ని తీవ్రతరం చేసింది.విజయం సాధించిన కొన్ని గంటల్లోనే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు నిర్వహించింది. సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం సమరశంఖాన్ని ఊది ప్రపంచాన్ని సమతావాదంలో నడిపించిన వేగుచుక్క లెనిన్ విగ్రహాన్ని కూల్చివేయడం, ఆయనను దూషించడం ఆరాష్ట్ర ప్రజలకు మింగుడు పడటం లేదు. దీంతో మోసపోయామన్న భావన ప్రజల్లో కలుగుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. నిజానికి బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరించి పార్టీలో గెలుపొందింది. రూ. 1000 కోట్లతో త్రిపుర కాంగ్రెస్ పార్టీని బీజేపీ కొనుగోలు చేసి దేశం నుంచి విడిపోవాలని ఏర్పాటైన ఐపీఎఫ్‌టీ ఉగ్రవాద సంస్థతో పొత్తు పెట్టుకుండటమే కాకుండా నియోజక వర్గంలో రూ. 100 కోట్లు పంచింది. లేకుంటే ప్రతి ఎన్నికల్లోనూ 10 సీట్లు కాంగ్రెస్ సాధించేది. దీన్ని అడ్డుకునే శక్తి దానికి లేకపోయింది. రాష్ట్రంలో 50 శాతం ఉన్న హిందువులకు, ముస్లిం, క్రిస్టియన్లకు మధ్య గిరిజనులకు, గిరిజనేతరులకు మత ఘర్షణలు సృష్టిస్తున్న బీజేపీకి నల్లకుబేరుల నుంచి సేకరించి పార్టీ నిధులు అక్షరాల రూ. 80 వేల కోట్లు. అయితే రాజకీయాల్లో విలువలు పాటించే కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు ఇలాంటి గెలుపుకోసం చూడలేదు. ఓటమిపాలవుతామని తెలిసినా తీవ్రవాదాన్ని సహించకుండా, ఓట్లు పోతాయని తెలిసినా విచ్ఛిన్నకర శక్తులకు ఆశ్రయం ఇవ్వకుండా విలువలకు కట్టుబడి ఉన్నందుకు పదవులు పోతాయని తెలిసినా వారు రాజనీతి ప్రదర్శించారు.

త్రిపురలో బీజేపీ పొదిన ఓట్లు 9,79,376 గెలిచిన స్థానాలు 35, సీపీఎం పొందిన ఓట్లు 7,75,221, గెలిచిన స్థానాలు 16, రెండు పార్టీల మధ్య తేడా 4,155 మాత్రమే. దీంతోనే 19 సీట్లు బీజేపీ గెలవగలిగింది. ఇక పోతే పెత్తందారీ, పెద్దపత్రికలు ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ విజయ దుంధుబి అంటూ రాశారు.మేఘాలయాలో 60 అసెంబ్లీ స్థానాలకు బీజేపీ సాధించినవి కేవలం 2సీట్లు మాత్రమే.

**గాంధీని హత్యచేసి, గాంధేయ వాదాన్ని సమాధి చేసి ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసే మేకవన్నె పులులకు లెనిన్ విగ్రహాన్ని కూల్చడం, లెనినిజాన్ని వ్యతిరేకించడం లెక్కలోకిరాదు. అది ఏవాదానికి కట్టుబడని ఉన్మాదం ..** దాంతోనే తమిళుల ఆరాధ్యదైవం, సామాజిక వేత్త పెరియార్ విగ్రహాన్ని కూడా పడగొడతామని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు హెచ్ రాజా ప్రకటించడం , 24 గంటల్లో అది నెరవేరడం తమిళుల ఆగ్రహానికి గురైంది. బెంగాల్‌లో కూడా ఇదే పరిస్థితి తలెత్తింది. తమిళనాడులోని వెల్లూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలోని పెరియార్ విగ్రహాన్ని 10 మంది దుండగులు పెకిలించారు. ట్రిప్లికేన్ ప్రాతంలో పెరియార్ మద్దతుదారులు ధరించిన పవిత్ర మాలలను గుర్తుతెలియని వ్యక్తులు తెంచివేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ విధ్వసం అంతటితో ఆగలేదు. కేరళ కన్నూర్ జిల్లాలోని మహాత్మాగాంధీ విగ్రహంపైకి బాటిళ్లు , రాళ్లు విసిరి ఆయన మెడలోని దండను తెంచి కళ్లజోడును పగుల గొట్టారు. తమిళనాడులోని తిరువొట్రియార్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ గురువారం ఉదయం ఎర్రరంగు పోసి అవమానించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ తెలుపురంగు విగ్రహానికి దుండగులు ఎరుపురంగు పూసి అవమానించారు. ఏతావాతా దీన్ని బట్టి తేలేదేమంటే బీజేపీ రాష్ట్రాల్లో అల్లర్లు , హింస, శాంతిభద్రతలకు కరవు అని.

కేరళ, కర్ణాటకల్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ విజయం సాధిస్తుందని కమలదళాలు చాలా ఆశలు పెట్టుకున్నాయి. అయితే ఈశాన్య రాష్ట్రాల్లోని ఫలితాలు దక్షిణ భారతదేశంలో కొనసాగుతాయను కోవడం అత్యాశే అని చెప్పక తప్పదు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ బీజేపీని నమ్మి బొక్కబోర్లా పడింది. కర్ణాటక ముఖ్యమంత్రి ప్రధాని మోడీకి మాటకు మాట అంటిస్తూ జైలు కెళ్లివచ్చిన యడ్యూరప్పను సీఎం చేయడానికి నీతివంతమైన పాలన అందిస్తానని చెప్పడంపై ఎద్దేవా చేస్తున్నారు. కేరళలోని కమ్యూనిస్టు పార్టీలపై కాలు దువ్వుతున్నా బీజేపీ దళాలకు సానుకూలంగాలేదు. కావేరీ జలాలపై చర్చించడానికి డీఎంకే అధినేత స్టాలిన్‌కు ప్రధాని అవకాశం ఇవ్వకపోవడం, పెరియార్ , అంబేద్కర్ విగ్రహ ధ్వంసం తమిళనాట బీజేపీ ఆగ్రహానికి కారణమవుతోంది. ఈ పరిస్థితుల్లో దక్షిణాదిలో బీజేపీ గెలవాలనుకోవడం కేవలం భ్రమ.

### నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం


దేశంలోనే అత్యుత్తమ పాలన, మతఘర్షణలు లేని ఏకైక రాష్ట్రం త్రిపుర. 98శాతం అక్షరాస్యత కలిగి, అత్యధికంగా 84రోజులు ఉపాధికల్పన, 90శాతం అభివృద్ధి పథకాలు స్థానిక సంస్థల ద్వారా అమలు చేసి,25 ఏళ్ల నుంచి స్థిరమైన పాలన త్రిపురలోని సీపీఎం పాలన సొంతం.

**పీఠం దిగి సీపీఎం ఆఫీసులో మకాం**

త్రిపుర ఎన్నికల ఫలితాల అనంతరం మాణిక్ సర్కార్ తన ముఖ్యమంత్రి అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని అయిన భార్య పాంచాలి భట్టాచార్యతో సహా సీపీఎం కార్యాలయంలోని రెండుగదుల ఫ్లాట్ లో ఉంటున్నారు. త్రిపుర ముఖ్యమంత్రిగా పనిచేసినా ఆయనకు సొంత ఇల్లులేదు. ఎమ్మెల్యేలకు కేటాయించిన గృహాల్లో ఆయన ఉండటానికి ఇష్టపడలేదు. సర్కార్ తన ఆస్తి నంతటినీ తన చెల్లికి రాసి ఇచ్చేశారు. సర్కార్ భార్యకు ఇంటి స్థలం ఉన్నప్పటికీ అది సమస్యల్లో ఉందన్నారు.



### త్రిపుర ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్‌దేవ్



త్రిపురలో బీజేపీకి చెందిన బిప్లబ్ కుమార్‌దేవ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చదువంతా రాష్ట్రంలో కొనసాగగా, ఆపై ఢిల్లీ వెళ్లి దాదాపు 15 ఏళ్లపాటు సంఘ్‌పరివార్‌లలో శిక్షణ పొందారు. త్రిపురను దేశం నుంచి వేరు చేయాలని పోరాడుతున్న తీవ్రవాద సంస్థ ఇండీజినస్ పీపుల్స్ ఫ్రంట్ త్రిపుర(ఎన్ఎల్ఎఫ్టీ)తో పొత్తుపెట్టుకొని బీజేపీ ఎన్నికల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు సర్కార్ సుపరిపాలన అందించాడని, ఆయనను తగురీతిగా సత్కరిస్తామన్నారు.

### మేఘాలయ ముఖ్యమంత్రి కున్రాడ్ సంగ్మా



మేఘాలయాలో కున్రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా పదవీప్రమాణం చేశారు. ఆయన నేషనల్ పీపుల్ పార్టీ(ఎన్‌పీపీ)కి చెందిన వారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రి, లోక్‌సభ స్పీకర్‌గా పలు బాధ్యతలు నెరవేర్చిన సంగ్మాకు కుమారుడు. ఆరాష్ట్రంలో 21 కాంగ్రెస్ ప్రభుత్వంతో రెండున్నర ఏళ్ల ముఖ్యమంత్రిగా కొనసాగడానికి ఇష్టపడని ఆయన పూర్తికాల ముఖ్యమంత్రిగా 2 బీజేపీతో కలసి పనిచేయడానికి ఒప్పుకున్నారు. కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియాగాంధీ ప్రధాని మంత్రి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినందుకు గాను కున్రాడ్ తండ్రి సంగ్మాను ఆపార్టీ అణగదొక్కింది. రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయన ప్రణబ్ ముఖర్జీతో పోటీపడ్డారు.

### నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫ్యూ రాయ్



నాగాలాండ్‌లో ప్రత్యేక బోడోలాండ్‌ను కోరుతున్న బోడో జనముక్తి మోర్చాతో చేతులు కలిపి బీజేపీ విజయం సాధించింది. నాగాలాండ్‌లో ముఖ్యమంత్రిగా నీఫ్యూరాయ్ పదవీస్వీకారం చేశారు. 2003 నుంచి 2014 వరకు మూడు సార్లు ఆయన ముఖ్యమంత్రిగా పనిచేశారు. 60 అసెంబ్లీ సీట్లు ఉన్న నాగాలాండ్‌లో రియోకు చెందిన నేషనల్ డెమాక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ), జేడీయూ,ఇండిపెండెంట్ అభ్యర్థితో కలిపి 32 సీట్లు సాధించిన బీజేపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్నినెలకొల్పింది.

## డాలీ శివానీకి మెగా ఉమెన్ అవార్డ్



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** అంతర్జాతీయ అర్చరీ కిడ్‌గా గుర్తింపు పొందిన చెరుకూరి డాలిశివానీ మెగా ఉమెన్ 2018 అచీవ్‌మెంట్ అవార్డ్‌కు ఎంపికయినట్టు చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షుడు చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. అతిచిన్న వయసులో డాలీశివానీ ఆర్చరీలో చూపిన ప్రతిబ ను గుర్తించి తమిళనాడుకు చెందిన టీవీ మెగానెట్‌వర్క్ సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. శివానీ ఈ అవార్డును అందుకునేందుకు తల్లిదండ్రులతో కలిసి చెన్నై వెళ్లనున్నది. శివానీ అమెరికాలో ఫిబ్రవరి 18న జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌కు తల్లిదండ్రులతో కలిసి హాజరైంది. మెక్సికన్ ఆర్చరీ కోచ్ హేమీవద్ద యూఎస్‌లోని పెన్సిల్వేనియాలోని ల్యాన్‌క్యాప్టర్ ఆర్చరీ సెంటర్‌లో ఆరురోజులపాటు శిక్షణపొంది ఆర్చరీ నూతన పరికరాలను రాబిన్‌హుడ్ ఆర్చరీ చైర్మన్ ద్వారా బహుమతిగా పొంది సాధన ప్రారంభించింది. శివానీ అందుకున్న ఈ నూతన ధనుస్సుతో భవిష్యత్తులో అనేక ఫలితాలను అందిపుచ్చుకోగలదని శిక్షకులు భావిస్తున్నారు.

## షూటింగ్‌లో భారత్‌కు స్వర్ణం




**మెక్సికో :** అంతర్జాతీయ వేదికలపై భారత క్రీడాకారులు అదరగొడుతున్నారు. తాజాగా మెక్సికోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ సీనియర్ షూటింగ్ ప్రపంచకప్ పోటీల్లో మరోసారి త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. హర్యానాకు చెందిన 16 ఏళ్ల మనూ భకర్ స్వర్ణం సాధించింది. మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనూ అగ్రస్థానంలో నిలిచింది. అతిథ్య దేశానికి చెందిన అలెజంద్ర జవాలను వెనక్కి నెట్టి మనూ స్వర్ణం కైవసం చేసుకుంది. జవాల గతంలో రెండుసార్లు ప్రపంచకప్ ఫైనల్ విజేతగా నిలిచింది. మెక్సికోలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనూ 237.5 పాయింట్లతో పసిడిని సొంతం చేసుకుంది. జవాలా (237.1), ఫ్రాన్స్‌కు చెందిన సీలైన్ గోబర్ విల్లే (217) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు. మరో భారత క్రీడాకారిణి యశశ్విని సింగ్ 196.1పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకు ప్రపంచకప్ పోటీల్లో భారత్‌కు మొత్తం 5 పతకాలు దక్కాయి. ఇందులో రెండు స్వర్ణాలు, మూడు కాంస్యాలు ఉన్నాయి. గత ఏడాది ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 49వ స్థానంలో నిలిచిన మనూ ఈ ఏడాది స్వర్ణం సాధించడం విశేషం. స్వర్ణ పతకం సాధించిన అనంతరం మనూ మీడియాతో మాట్లాడుతూ... పసిడిని సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది.

## రోజు రోజుకూ పెరుగుతున్న వేడి




**విశాఖపట్నం :** రాష్ట్రంలో ఎండలు ఎక్కువవుతున్నాయి. ఈ వారం కర్నూలు, తిరుపతి, నెల్లూరు, కావలి, గన్నవరంలో 37 డిగ్రీలు, కాకినాడ, మచిలీపట్నం, నర్సాపురంలలో 35 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. మరో నాలుగు రోజులపాటు ఇదే పరిస్థిక కొనసాగుతుందని హైదంరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఆకాశం నిర్మలంగా ఉండటం, పశ్చిమ ఆటంకాలు కూడా తొలగిపోవడంతో దేశవ్యాప్తంగా ఎండలు విజృంభిస్తుయని వాతావరణ శాఖ నిపుణులు చుబుతున్నారు. మార్చి మొదటి వారంలోనే ఈ స్థాయిలో ఎండలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. నందిగామలో 39 డిగ్రీలు నమోదైంది. బాపట్ల ఒంగోలు గన్నవరంలోనూ 36 డిగ్రీలు, రెంటచింతలలో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. విశాఖ ఎయిర్‌పోర్టులో 36.4 డిగ్రీలకు చేరుకుందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. రాయలసీమలో ఎండలు మరింతగా మండుతున్నాయి. కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురంలో 38 నుంచి 40 మధ్యలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో మరో నాలుగో రోజులు వాతావరణం పొడిగానే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ఎండలు క్రమంగా పెరుగుతాయని నిపుణలు హెచ్చరిస్తున్నారు. ఆగ్నేయ అరేబియాలో కేరళ తీరం నుంచి మహారాష్ట్ర తీరానికి అనుకుని అల్పపీడన ద్రోణి, మాల్దీవుల పరిసరాల్లో ఆవర్తనం కొనసాగుతున్నా రాష్ట్రంపై ఎలాంటి ప్రభావం చూపదని వాతావరణ శాఖ తెలిపింది.

## 28 వరకు శాసనసభ : పల్లె రఘునాథ్ రెడ్డి



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** శాసనసభ సమావేశాలు ఈ నెల 28 వరకు జరుగుతాయని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి చెప్పారు. శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ సమావేశాలకు మధ్యలో 5 రోజులు సెలవులు వచ్చాయన్నారు. గవర్నర్ ప్రసంగంపై జరిగే చర్చకు 7న ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇస్తారని... 8వ తేదీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు బడ్జెట్‌ను ప్రవేశపెడతారన్నారు. సమావేశాలు జరిగే కాలంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించారని,84 లక్షల మంది రైతులకు రూ.24 వేల కోట్ల రుణాలు మాఫి చేసినట్లు వివరించారు. పట్టి సీమ ద్వారా గోదావరి - కృష్ణా నదులను అను సంధానం చేశారని చెప్పారు. ఈ-ఆఫీసు, ఈ -ఫైల్స్ వంటి వాటి ద్వారా సాంకేతిక రంగంలో రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందని చెప్పారు. వ్యాపార అనుకూలతతో దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, రూ.13.54 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా పారిశ్రామిక రంగం పురోభివృద్ధి సాధించనుందన్నారు.ఫైబర్ నెట్ ద్వారా రూ.149 లకే ప్రతి ఇంటికి టీవీ, నెట్, ఫోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 1కోటి 42 లక్షల కుటుంబాలకు రేషన్ అందచేస్తూ 50 లక్షల మందికి పెన్షన్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సిరియాలో ఆగని నరమేధం



**సిరియా ఒక శాంతికాముక దేశం. అన్ని అరబ్ దేశాలమాదిరిగానే చమురు నిల్వలు గల ప్రదేశం. మధ్య ఆసియాల దేశాల మాదిరిగా అక్కడ కూడా ఒకటో శతాబ్దంలో నిర్మించిన అనేక చారిత్రాత్మక ప్రదేశాలతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు ఆనవాలమైన సుసంపన్న దేశం. ఇల్లు లేక ప్లాట్ ఫాంపై గడిపేవాళ్ళెవరు అక్కడ కనబడేవారు కాదు. ధరలు కూడా పొరుగు దేశాలతో పోల్చితే చాలా చవగ్గా ఉండేవి. విద్యవైద్య సదుపాయాలు ఉచితంగా లభించేవి.**

**సిరియా అంటే ఇప్పుడొక శవాల దిబ్బ. బాంబుల హోరుతో, భవన శిధిలాల కింద ఆర్తనాదాలతో ప్రతిధ్వనిస్తోంది. ప్రజలపై తిరుగుబాటు దారులు ఇప్పటివరకు 200 సార్లు రసాయినిక ఆయుధాలు ప్రయోగించారు. ఈఏడాది ఇప్పటివరకు 20 సార్లు వాటిని ఉపయోగించారని అంతర్జాతీయ సంస్థల భోగట్టా..**

**భద్రతామండలి రోజుకు ఐదుగంటల విరామ సమయం ప్రకటించింది. దీంతో యుద్ధ క్షేత్రంలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి, క్షత గాత్రులకు వైద్య సహాయం అందించడానికి ఈ సమయాన్ని ఉపయోగించుకోవాలి. అయితే అక్కడి తిరుగుబాటుదారులు ప్రజలను బయటికి వచ్చేందుకు అనుమతించడం లేదు.**

**ఇజ్రాయిల్ చానల్‌లో యాంకర్ సిరియా గురించి చెప్పిన మాటలు కంట నీరు పెట్టిస్తాయి. అక్కడ జరుగుతున్నది హోలోకాస్ట్, ఊచకోతలు, ప్రతిగంట కొనసాగుతున్న పసిపిల్లల అమానుష హత్యలు, అఘాయిత్యాలు మనుషులను కదిలించే హృదయవిదారక ఘటనలపై ప్రపంచంలో ఏ మూలన కూడా వారి కోసం వీధుల్లో ప్రదర్శనలు, నిరసనలు నిర్వహిస్తున్నవారెవరైనా ఉన్నారా అని ఆమె అడిగిన ప్రశ్నకు జవాబు లేదు.**






అరబ్ దేశాలన్నీ రాజరికంలో ఉండగా ఇరాన్, సిరియాలు మాత్రమే సోషలిస్టు రాజ్యాలు. లౌకికవాదాన్ని అనుసరిస్తూ, సామ్రాజ్యవాదాన్ని, యూదువ్యతిరేక విధానాన్ని సిరియా అనుసరిస్తోంది. సహజంగానే ఇది అమెరికాకు దాని మిత్రదేశం ఇజ్రాయిల్‌కు కంటగింపుగా మారింది. దీంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ నిరంకుశ పాలన సాగిస్తున్నాడని అమెరికా దాని మిత్రదేశాలు నానా యాగీ చేసి స్థానికంగా ఉన్న ఉగ్రవాదసంస్థలను రెచ్చగొట్టడమే కాకుండా, వారికి సాయం అందించి దేశంలో అంతర్యుద్ధానికి ఆజ్యం పోసింది అగ్రదేశం అమెరికా. ఇంతకు ముందు ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, లిబియా అధ్యక్షుడు గడాఫీలను కూడా ఇదే విధంగా అమెరికా సంకీర్ణసేనలు మట్టు బెట్టాయని గుర్తుంచుకోవాలి. అమెరికా కారణంగా 2011 నుంచి ఈ దేశం అంతర్యుద్ధంతో కునారిల్లుతోంది. అసద్ వ్యతిరేక శక్తులన్నీ సిరియా రాజధాని డెమాస్కస్‌కు 15 కిమీ దూరంలోని ఘటౌనగరాన్ని గుప్పెట్లో పెట్టుకున్నాయి. దీనిపై సైన్యం ఎడతెగకుండా పోరాటం జరుపుతోంది. అయితే అమెరికా అనుకూల మీడియా న్యూయార్క్ టైమ్స్, దిగార్డియన్, అల్‌జజీరా,అల్‌జజీరాం, అల్ అరేబియాలు మాత్రం దీన్ని అసద్ తీవ్రవాద చర్యలుగా, ప్రజలపై సాగిస్తున్న దౌర్జన్యకాండకు ప్రతీకగా కథనాలను వ్యాప్తి చేస్తోంది. ఈ తిరుగుబాటుకు జభాత్-అల్ నస్రా (అల్ నస్రా ఫ్రంట్) సారథ్యం వహిస్తోంది. దీన్నే జబ్బాత్ ఫతే అల్‌షామ్,తహ్రీమ్ అల్ షామ్ అని పేర్లు మార్చుకుంది. సౌదీ అరేబియాకు చెందిన జయేష్ అల్ ఇస్లాం, టర్కీకి చెందిన అహ్రార్అల్ షామ్ అనే సైనిక ముఠాలు, హర్కత్ నూర్ అల్‌దీన్ అల్‌జంకీ అనే ఉగ్రవాద సంస్థ కూడా తోడై సాధారణ పౌరులపై కూడా మారణకాండ జరుపుతున్నాయి. మహిళలు, మరీ ముఖ్యంగా పిల్లల పరిస్థితి దారుణంగా తయారైంది.

ఐక్యరాజ్యసమితి సమావేశాలు నిర్వహిస్తోంది. మరెన్నో తీర్మానాలు ఐక్యరాజ్య సమితిలో వీటో అవుతున్నాయి. ప్రాణాలొదిలిన పసిపిల్లను ఎత్తుకున్న అభాగ్య తండ్రి ఫోటో చూసి స్పందించే మనుష్యులు కరువయ్యారు. ఇది ప్రపంచ పౌరులంతా సిగ్గుపడాల్సిన అంశం.

టెర్రరిస్టులు, హంతకులు ప్రపంచంలో ఇష్టారాజ్యం చెలాయిస్తున్నా మనమేమీ చేయలేని పరిస్థితికి సిగ్గు పడాలి. ఇరాక్, లిబియా, పనామా ఒకటేమిటి ఎన్నో దేశాల్లో అమానుషాలు అఘాయిత్యాలు జరిగినా, ఎన్నడూ ప్రపంచదేశాలు చేసింది ఏదీ లేదు. ఎవరికి వారు కన్నీళ్ళు దిగమింగడం తప్ప. నిజం చెప్పాలంటే ఎవరైనా ఏమీ చేయలేరనే స్థితికి చేరుకున్నాం.

అగ్రదేశాలకు అడుగులకు మడుగులొత్తే బానిస సంస్థగా ఐక్యరాజ్య సమితిని ఏర్పాటు చేశారన్నది కాదనలేని యధార్థం.

సిరియాలో అంతర్యుద్ధంలో ఇప్పటి వరకు దాదాపు నాలుగున్నర లక్షల మంది మరణించారు. పదిలక్షల మంది గాయాలపాలైవగా, దాదాపు కోటి ఇరవై లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అంటే దేశజనాభాలో సగం మంది ఇల్లూ వాకిలి వదిలి శరణార్థులయ్యారు.

కుర్దు మిలిషియా అమెరికా శిక్షణ, ఆయుధాలు ఇచ్చి నియమించిన దళాలు. ఇవి అసద్‌ను గద్దె దించాలని అమెరికా ఆధ్వర్యంలో ప్రయత్నిస్తున్నాయి. సిరియాలో ఐఎస్ఐఎస్ అదుపులో కూడా కొంత భూభాగముంది. రఖాలో పోరాటం తర్వాత ఐఎస్ఐఎస్ చాలా భూభాగం కోల్పోయింది. అబూకమాల్ లో కొంత భూభాగం ఇప్పటికీ ఈ ఉగ్రవాద సంస్థ అదుపులోనే ఉంది. దీనికి పశ్చిమాన సిరియా ప్రభుత్వ దళాలు చుట్టుముట్టి ఉంటే తూర్పున కుర్దు దళాలు చుట్టుముట్టి ఉన్నాయి. సిరియా రాజధాని డమస్కస్ కు దగ్గరగా ఉన్న ఘటౌ పట్టణాన్ని మిలీషియా దళాలు ఆక్రమించు కోగా, తిరిగి హస్తగతం చేసుకోవాలని సిరియా ప్రభుత్వం దాడులు చేస్తోంది. ఈ ప్రాంతంలో దాదాపు నాలుగు లక్షల మంది ప్రజలున్నారు. నాలుగు సంవత్సరాలుగా సిరియా ప్రభుత్వం ఈ పట్టణాన్ని దిగ్బంధం చేసి ఉంచింది.

ఇటీవల ఇజ్రాయిల్ పార్లమెంటులో అక్కడి పార్లమెంటు సభ్యురాలే ఐఎస్ ఐఎస్ నుంచి తమ దేశం చవగ్గా చమురును కొంటుందని వివరించింది. ఐఎస్ఐఎస్‌లో ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మొస్సాద్ ఏజంట్లే ఉన్నారన్న వార్తలు బలంగా వస్తున్నాయి. లిబియాలో పట్టుబడిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది మొస్సాద్ ఏజంటని, అసలు ఐఎస్ఐఎస్ అంటేనే ఇజ్రాయిల్ సీక్రెట్ ఇంటిలిజెన్స్ సర్వీస్ అన్న ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి. ఐఎస్ఐఎస్ అధినేత బగ్దాదీకి శిక్షణ ఇచ్చింది మొస్సాద్ అనీ, ఆయన యూదుడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

కాబట్టి సిరియాలో ఐఎస్ఐఎస్‌ను పూర్తిగా తుడిచేయడానికి అమెరికా నిజంగా ప్రయత్నిస్తుందా అన్నది అనుమానాస్పదం. బషారుల్ అసద్ పట్ల అమెరికా తన వ్యతిరేకతను బాహాటంగా చెబుతూ వస్తూనే ఉంది. రష్యా తన మద్దతిస్తూనే ఉంది. రష్యా మద్దతు వల్ల అమెరికా ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి చాలా కాలం తటపటాయించింది. సిరియాలో ఒకవేళ రసాయనిక ఆయుధాలు ప్రయోగిస్తే తాము సైనికంగా జోక్యం చేసుకుంటామని బరాక్ ఒబామా ఒక విధానాన్ని ప్రకటించాడు. కాని 2017లో అమెరికా ప్రత్యక్షంగా సిరియాలో సైనికచర్యలు ప్రారంభించింది. 2013 నుంచి సిఐఏ ఒక రహస్య కార్యక్రమంగా అసద్ వ్యతిరేక దళాలకు, తిరుగుబాటు దారులకు ఆయుధాలు, శిక్షణ అందిస్తూ వస్తోంది. కేవలం 60 మంది మిలిటెంట్ల శిక్షణకు సిఐఏ 500 మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టిన కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ఆపేశారు. రష్యా 2015 నుంచి ప్రత్యక్షంగా సిరియాలో సైనికజోక్యం ప్రారంభించింది. ఈ దాడులు ఐఎస్ఐఎస్ పైనే కాదు, సిరియా పాలకుడు అసద్‌ను వ్యతిరేకించే సాయుధ తిరుగుబాటు దారులపై కూడా కొనసాగాయి. అసద్ వ్యతిరేక తిరుగుబాటుదారులకు అమెరికా మద్దతు ఉంది కాబట్టి రష్యా అమెరికాల మధ్య ఇది ఘర్షణ పరిస్థితి. అంతేకాదు, రష్యా మిలిటరీ సలహాదారులను కూడా అసద్ కు మద్దతుగా పంపించింది. పాశ్చాత్య దేశాలు సిరియాపై తీర్మానం తీసుకురావాలని ప్రయత్నించిన ప్రతిసారి ఐక్యరాజ్యసమితిలో రష్యా,చైనాలు వీటో చేశాయి.

రెండవ ప్రపంచయుద్ధం కన్నా సుదీర్ఘమైన యుద్ధం. 55 లక్షల మంది శరణార్థులుగా ఇతరదేశాల్లో తలదాచుకోవలసి వచ్చింది. సిరియాలోనే తమ ప్రాంతాలను వదిలి సురక్షిత ప్రదేశాలకు తరలిపోవలసి వచ్చిన అంతర్గత శరణార్థుల సంఖ్య మరో 65 లక్షలు ఉంది. లెబనాన్, టర్కీ, జోర్డన్ దేశాలు చాలా మంది సిరియన్లకు ఆశ్రయమిచ్చాయి. అక్కడి నుంచి కొందరు మరింత మెరుగైన బతుకు కోసం యూరప్ దేశాలవైపు కూడా వెళ్ళారు. ఈ అంతర్యుద్ధ పరిస్థితి ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేము. యుద్ధం ముగిసిన తర్వాత తిరిగి సిరియా పునర్నిర్మాణానికి ఎన్ని యుగాలు పడుతుందో చెప్పలేము. ప్రే ఫర్ సిరియా...

**– బోస్**

## స్థలం ఇప్పించండి సారూ..!

### వల్లభాపురం కోటేశ్వరమ్మ



**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాజధాని నిర్మాణంలో భాగంగా రాజధానిప్రాంతంలో అనేక ఇళ్లను తొలగించి రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. వీరందరికీ ప్రగతి నగర్‌లో ఇళ్లను కేటాయించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు విస్తరణలో భాగంగా రాయపూడి గ్రామనివాసి వల్లభాపురం కోటేశ్వరమ్మ ఇంటిని కూడా తొలగిస్తామని సీఆర్డీఏ అధికారులు తెలపడంతో ఇదే గ్రామంలో తనకు ఇళ్లస్థలాన్ని కేటాయించాలని ఆమె కోరుతోంది. ఈ మేరకు కలెక్టర్‌కు అర్జీనికూడా అందచేశానని ఆమె రాజధాని వార్తాలకు తెలిపింది. అయితే ఇంతకు ముందులా కాకుండా తన నాలుగు సెంట్ల స్థలానికి అద్దె ఇస్తామని సీఆర్డీఏ అధికారులు తెలపడం ఆందోళన కలిగిస్తోందన్నారు. స్థలానికి బదులుగా స్థలం ఇప్పించాలని పత్రికాముఖంగా అధికారులకు, గౌరవ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని కోటేశ్వరమ్మ తెలిపారు.

## గుంటూరులో డయేరియా అలజడి

### కొంపముంచిన తాగునీటి పైపులైన్ లీకేజీ

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** గుంటూరు నగరంలో డయేరియా విజృంభిస్తోంది. తాజాగా మరో ఇద్దరు మహిళలు మృతి చెందటంతో నగరవాసుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మృతుల సంఖ్య మూడుకు చేరింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వణికిపోతున్నారు. నగరంలో తాగునీరు కలుషితం కావడంతో డయేరియా విస్తరిస్తున్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. తాగునీటి పైపులైన్లు లీకేజీ అయినట్టు భావిస్తున్నారు. పాత గుంటూరులోని వినోభానగర్‌కు చెందిన ఎస్‌కే ఫాతిమా (55) డయేరియా బారినడి మూడురోజుల క్రితం గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆనంద్‌పేట మూడోలైన్‌కు చెందిన బీబీజాన్ (70) కూడా డయేరియా ప్రభావంతో మృతిచెందినట్లు బంధువులు చెబుతున్నారు. వరుసగా ముగ్గురు మహిళలు మృతిచెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ కోన శశిధర్ డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని నగరవాసులకు ఆయన సూచించారు.

## ఐదుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ

### పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులకు స్థాన చలనం

**రాజధాని ప్రతినిధి అమరావతి :** రాష్ట్రంలో ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ముందుగా ఊహించినట్లుగానే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ఉన్న 1995 బ్యాచ్ ఐఏఎస్ అధికారి బీ రామాంజనేయులకు స్థాన చలనం కలిగింది. ఆయన్ని గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం కార్యదర్శిగా నియమించారు. ఇటీవలే పదోన్నతి పొంది, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న రంజిత్ భాషాను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి జేఎస్‌వీ ప్రసాద్‌ను కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ దినేష్‌కుమార్‌ను ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈఓగా, తిరుమతి సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్‌ను రంపచోడవరం ప్రాజెక్టు ఆఫీసర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

## ఎమ్మెల్యేలకు ర్యాంకులు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ర్యాంకులివ్వడం మొదట్నుంచి వస్తోంది. అసెంబ్లీలో ర్యాంకులు ప్రకటించారు. పార్టీ పనిలోనూ, ప్రభుత్వ విధానాలలోనూ వారి పనితీరు ఆధారంగా నేతలకు ర్యాంకులు కేటాయించే పద్ధతికి చంద్రబాబే శ్రీకారం చుట్టారు. గతంలోనూ తన పార్టీ నేతలకు, ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ర్యాంకులు కేటాయించి కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఎవరి పనితీరు ఎలా ఉందనే దానిపై చంద్రబాబు ర్యాంకులు ప్రకటించారు. బెస్ట్ పొలిటికల్ పంచ్- అచ్చెన్నాయుడు, బెస్ట్ ప్రజెంటేషన్ దేవినేని ఉమా మహేశ్వరరావు, బెస్ట్ మీడియా పాయింట్ ప్రజెంటేషన్ వాసుపల్లి గణేష్, రెండో స్థానం బుద్దా వెంకన్న, మూడో స్థానం జీవీ ఆంజనేయులు, బెస్ట్ సప్లిమెంటరీ ఎమ్మెల్యే వర్మలుగా చంద్రబాబు ప్రకటించారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## రెంటల్స్

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మల్కాపురం**
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## రెంటల్స్

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌టైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

## హాస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హాస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కినిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

**గమనిక :** క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

**ముస్లింలారా ఏకంకండి**
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం. వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి. వెబ్‌సైట్‌లో పొందుపరచి అందరికీ అందుబాటులో ఉంచుదాం. 76809 94755
wakfsoldiers@gmail.com, wakfproperties.blogspot.com
హుస్సేన్ ఖాన్, అమరావతి

**ప్రకటనలకు సంప్రదించండి**
**9440662699**

### మేషరాశి

**ఆదాయం -2 వ్యయం -14**
**రాజపూజ్యం -5 అవమానం-7**

ఈ రాశివారికి శని భాగ్యస్థానంలో అంటే 9వ స్థానంలో ఉన్నాడు. ఆర్థికపరమైన ఇబ్బందులు, శారీరక, మానసిక ఒత్తిడులు ఎక్కువగా ఉంటాయి ప్రతిష్ఠ నిలబెటుట కోవడానికి చాలా శ్రమపతారు. తండ్రి , ఆయన వైపు బంధువులు ఇబ్బంది పెడతారు. నాగబంధం ఉపయోగించండి సహోదర, సహోదరీవర్గం అండగా ఉంటారు. విదేశాలలో ఉద్యోగం చేసే అవకాశం వస్తుంది. ప్రతిష్ఠాత్మకనటువంటి కుటుబం నుండి మంచి సంబంధం వస్తుంది. విదేశీయానం సానుకూల పడుతుంది. ఆర్యోపరమైన ఇబ్బందులు ఉంటాయి. శుభకార్యాలు చేస్తారు. ఉద్యోగం వస్తుంది. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అంగారక పాశుపత హోమం చేయాలి.

### వృషభరాశి

**ఆదాయం -11 వ్యయం -5**
**రాజపూజ్యం -1 అవమానం-3**

ఈ రాశివారికి శని 8వ స్థానంలో ఉన్నాడు ఆకస్మికమైన సమస్యలు , ఆర్థిక ఇబ్బందులు, అధికారు వలన వేధింపులు కలిగే అవకాశం ఉంది. భార్య ఆరోగ్యం గురించి ప్రత్యేక జాగ్రత్తలు అవసరం అవుతాయి. గృహశాంతి లోపిస్తుంది. మీకు సంబంధం లేని విషయాలకు మీరు సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుంది. రాజకీయ విషయాలు ప్రతికూలంగా ఉన్నాయి. భాగస్వామ్య వ్యాపారంలో మోసానికి గురి అయ్యే అవకాశం ఉంది. సంతానం వల్ల సమస్యలు రావచ్చు ఆస్తుల విలువ పెరిగినా ఉపయోగం లేదు. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగం వస్తుంది. వివాహం కుదురుతుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోండి ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

### మిథునరాశి

**ఆదాయం -14 వ్యయం -2**
**రాజపూజ్యం -4 అవమానం-3**

ఈ రాశివారికి శని సప్తమస్థాన సంచారం వలన ప్రజాసంబంధాలు వృద్ధి చుందుతాయి. ప్రజలలో నుంచి ప్రఖ్యాతి లభిస్తుంది. రచనావ్యాసాంగాలకు, మీరు వ్రాసిన పుస్తకాలకు, మీరు చేసే సీడీలకు మంచి ఆదరణ లభహిస్తుంది. ఆర్థికంగా బాగుంది. అదే కోణంలో పేరుప్రఖ్యాతులు కూడా బాగున్నాయి. దీర్ఘకాలిక శత్రువులను దెబ్బతీస్తారు. రాజకీయ జీవితం బాగుంది. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని సంరక్షిచుకుంటారు. విషయాలలో ఆర్థికభారం ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఎక్కాడా ధర్మం తప్పకుండా మీ బాధ్యతల్ని నెరవేరుస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగం సంపాధిస్తారు. విదేవీయాన సంబంధమైన విషయాలు ముడిపడతాయి. ఐఐటి, మెడిసిన్ సీటు వంటి వాటికి ఎంపిక అవుతారు. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి. అఘోరపాశుపాత హోమం చేయాలి.

### కర్కాటక

**ఆదాయం -8 వ్యయం -2**
**రాజపూజ్యం -7 అవమానం-3**

రాశివారికి శని 6వ ఇంట అంటే షష్ఠమ స్థానంలో ఉన్నాడు. దీనివల్ల శత్రుపీడ, ఆరోగ్యపీడ, రుణబాధలు తొలగిపోతాయి. వ్యాపారం కలిసివస్తుంది ఆర్థిక పరిస్థితి కొద్దిగా మెరుగుపడుతుంది. శుభకార్యాలు మీ ప్రయత్నం లుకుండగానే ముడిపడతాయి సంతానం సంబంధించిన విషయాల్లో కొన్ని జాగ్రతలు తీసుకోవలసిన పరిస్థితి, వాళ్ళ ప్రవర్తనను గమనించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నాగబంధం ఉపయోగించండి ఇదేశాలలో ఉద్యోగం చేసుకోవడానికి, దువుకోవడానికి అవకాశాలు కలిసివస్తాయి. మీరు ఏ ఉద్యోగం కోసమైతే తపన పడుతున్నారో ఆ ఉద్యోగం మీకు లభిస్తుంది. స్రీల వల్ల మానసికమైన ప్రశాంతతకు భంగం కలుగుతుంది. కార్యాలయంలో మీ స్థాయి, మీ స్థానం బాగుంటుంది. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి. మహాపాశుపత హోమం చేయాలి.

### కన్యారాశి

**ఆదాయం -14 వ్యయం -2**
**రాజపూజ్యం -6 అవమానం-6**

ఈ రాశివారికి శని 4వ స్థానంలో సంచరిస్తున్నాడు. దీనినే 'అర్థాష్టమ' శని అంటారు. కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు బాధించవచ్చు. వివాదాలు, తగాదాలు కోర్టు వ్యవహారాలు ఇబ్బందిపెడతాయి. కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా విడిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్థిరచరాస్తులకు సంబంధించిన విషయ వ్యవహారాలలో ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. నా వస్తువు నాదేనని నిరూపించు కోవలసిన బాధ్యత మీ మీదే పడుతుంది. స్నేహితులు, బంధువులు ద్రోహం చేస్తారు. వాహనం నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్ఫ్ డ్రైవింగ్ పనికిరాదు. శుభకార్యాలు మాత్రం ముడిపడతాయి. ఓ మాదిరి ఉద్యోగం లభిస్తుంది.

# కలల సాకారానికి విళంబి

### సింహరాశి

**ఆదాయం -11 వ్యయం -11**
**రాజపూజ్యం -3 అవమానం-6**

ఈ రాసివారికి శని పంచమస్థానంలో సంచరిస్తున్నాడు. మీరు తీసుకున్న నిర్ణయాలతో, సంతానం వల్ల ఇబ్బందికరమైన పరిణామాలు ఏర్పడతాయి. తలనొప్పి ఇ.ఎన్.టి ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి విషయం మీ ఆలోచనలకు, మీ ఊహాలకు వ్యతిరేకంగా జరుగుతాయి. మీరు అనుకున్న విషయాలుచ ఏవీ ముందుకు సాగవు, స్త్రీలతో విభేదాలు తారాస్థాయికి చేరుతాయి. వివాహాది శుభకార్యాలు సానుకూలపడతాయి. సహోదర, సహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి. ఏకాంతంగా ఆలోచించి మీరు తీసుకున్న నిర్ణయాల కన్నా నలుగురితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మేలు పొందుతారు.ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి. అంగారక పాశుపత హోమం చేయాలి.

### వృశ్చికరాశి

**ఆదాయం -2 వ్యయం -14**
**రాజపూజ్యం -5 అవమానం-2**

ఈ రాశివారికి శని ద్వితీయంలో సంచరిస్తున్నాడు. దీనినే కంటక శని అంటారు. ప్రతి విషయంలోనూ ఇబ్బందులు, నిష్కారణమైన నిందలు ఎదురవుతాయి. ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుంది. డబ్బులు వచ్చినా అవి ఖర్చు వరకే సరిపోతాయి. పెళ్ళి సంబంధాలు దగ్గరివరకు వచ్చి దూరంగా వెళ్ళిపోతాయి. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులతో కారణం లేకుండా విరోధం ఏర్పడుతుంది. నాగబంధం ఉపయోగించిండి. రుణాలు చేయాల్సిన పరిస్థితి గోచరిస్తుంది. జీవితభాగస్వామి అరోగ్యం గురించి జాగ్రత్తలు అవసరం అవుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థానం నిలబెట్టుకోవాడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది. చేయూతనిచ్చే వ్యక్తులు దూరం అవుతారు.

### తులారాశి

**ఆదాయం -11 వ్యయం -5**
**రాజపూజ్యం -2 అవమానం-2**

ఈ రాశివారికి శని మూడవ స్థానంలో పంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని మంచి ఫలితాలను ఇస్తాడు. రాజకీయ, ప్రజాసంబంధమైన విషయాలు బాగుంటాయి. శాస్త్ర పరిజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశాలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి అవకాశాలు లభిస్తాయి. కొద్దిపాటి శ్రమకు పదిరెట్లు లాభం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా ప్రమోషన్, బదిలీ సూచిస్తున్నాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. అనురాగం, ఆత్మీయత పెంచుకున్న వ్యక్తులకు బహుళా దూరం కావాల్సి వస్తుంది. మనసుకు బాధ కలిగించే సంఘటనలు జరిగిన వాటిని మీకు అనుకూలంగా మలుచుకో గలుగుతారు. వివాహం కానటువంటి మగపిల్లలకు, ఆడపిల్లలకు వివాహం జరుగుతుంది.

### ధనస్సురాశి

**ఆదాయం -5 వ్యయం -5**
**రాజపూజ్యం -7 అవమానం-5**

ఈ రాశివారికి శని జన్మరాశిలో సంచరిస్తున్నాడు.వ్యాపారంలో పెట్టుబడి పెట్టాడానికి ఒకటికి నాలుగుసార్లు ఆలోచించండి. ఆరోగ్యపరమైన విషయంలో ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మీది అనుకున్నటువంటి ఒక స్త్రీ కానీ, పురుషుడు కానీ మీకు దక్కకుండా పోతారు. రుణాలు మీద వడ్డీలు బాగా పెరుగుతాయి. వ్యవసాయంలో మీ అంచనాలు తలకిందులవుతాయి. సంతాన సంబంధమైన విషయాల్లో కోన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. పునర్వివాహ సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. ఫైనాన్స్ కంపెనీలను నమ్మి కట్టిన సొమ్ము తిరిగిరావటం కష్టమవుతుంది. ఫైనాన్స్ వ్యాపారం కూడా కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అవుతాయి. మీరు కష్టపడి వ్రాసిన పరీక్షల తాలూకు పలితాలు పెండింగ:లో ఉంటాయి. వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి. అఘోరపాశుపత హోమం చేయాలి.

### మకరరాశి

**ఆదాయం -8 వ్యయం -14**
**రాజపూజ్యం -4 అవమానం-5**

ఈ రాశివారికి శని వ్యయంలో (12వ స్థానం) సంచరిస్తున్నాడు. వృత్తి ఉద్యోగ ఆర్థిక విషయాల్లో శని మంచి ఫలితాలను ఇస్తాడు. వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. సంతాన సంబంధమైన విషయాల్లో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. కుటుంబంలో అన్యోన్యత, ఐకమత్యం చాలా ముఖ్యమని గ్రహించండి. మీకు సహాయం చేస్తానని వాగ్ధానం చేసిన వ్యక్తులు కీలక సమయంలో తప్పుకుంటారు. అన్ని కారణ: లేనటువంటి విభేదాలు ఏర్పడతాయి. మకరరాశి వారికి ఏలిననాటి శని నడుస్తున్నప్పటికీ మకరం శనికి స్వక్షేత్రం కనుక చెడు ఫలితాలు ఎక్కువగా ఉండవు. వీలైనంత వరకు మంచి చేయటానికే శని ప్రయత్నిస్తాడు. నాగబంధం ఉపయోగించండి విదేశీయాన సంబంధమైన విషయాలు. ఐఐటి, మెడికల్ సీటు, ప్రభుత్వ ఉద్యోగ లభించే పరిస్థితి గోచరిస్తుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం విందులు, వినోదాలు, విహారయాత్రలకు దూరంగా ఉండాలి. పిల్లలకు టూ వీలర్ వెహికల్ కొనిప్టెవద్దు. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. రాజకీయ నిర్ణయాలు లాభిస్తాయి. ఈ రాశివారు 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి. అఘోరపాశపత హోమం చేయాలి.

### కుంభరాశి

**ఆదాయం -8 వ్యయం -14**
**రాజపూజ్యం -7 అవమానం-5**

ఈ రాశివారికి శని ఏకాదశం (11వ స్థానం)లో సంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని విశేషమైనటువంటి మంచి ఫలితాలను ఇస్తాడు. చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుంది. వ్యాపారం, ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. విదేశీయాన సంబంధమైన విషయాల్లో కొంత మానసికమైన ఆశాంతి ఏర్పడుతుంది. రాజకీయ సంబంధమైన విషయాలు, వృత్తివ్యాపారాలకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. అధికారం కలిగిన ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. మంచి సంబంధం కుదురుతుంది. శుభకార్యాలు బ్రహ్మాండంగా చేస్తారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించండి. సమాజంలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుకోగలుగుతారు. మీడియాపరంగా ప్రఖ్యాతి, శత్రువుల మీద విజయం లభిస్తుంది. ఆరు (6) సంవత్సరాల పాటు శని మంచి యోగాలను ఇస్తాడు. శని మరింత మంచి ఫలితాలను ఇవ్వడానికి 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, ఆఘోరపాశుపత హోమం చేయాలి.

### మిన రాశి

**ఆదాయం -5 వ్యయం -5**
**రాజపూజ్యం -3 అవమానం-1**

ఈ రాశివారికి శని దశను (10వ) స్థానంలో సంచరిస్తున్నాడు. ఈ రాశివారికి శని ఎక్కువగా మంచి ఫలితాలను ఇస్తాడు. ఆర్థిక వ్యాపార, ఉద్యోగ విషయాలు బాగుంటాయి. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు, స్వగృహం ఏర్పర్చుకుంటారు. సమాజంలో మీ స్థాయిని, మీ స్థానాన్ని పెంచుకోగలుగుతారు. వ్యాపారంలో నూతనమైన పద్ధతులు ఆఖండమైన లాభాలను తెచ్చిపెడతాయి. సంతాన అభివృద్ధి విద్యా సంబంధమైన విషయాలు బాగున్నాయి. రాజకీయంగా బాగుంది. పలుకుబడి పెంచుకోగలుగుతారు. విదేశాలలో ఉద్యోగం వస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. శని ఆరు (6) సంవత్సరాల పాటు మీనరాశి వారికి నుంచి యోగాలను ఇస్తాడు. ఎంతమంది అడ్డుపడినా మీ అదృష్టాన్ని ఎవరూ అడ్డుకోలేరు. శత్రువర్గం బలహీనపడుతుంది.



రుద్రమదేవిగా డి. రాజేశ్వరి





యమధర్మరాజు వేషధారిణి జి. రాధికా రాణి

## సచివాలయంలో
# ఘనంగా మహిళా దినోత్సవం

సచివాలయంలో ఘనంగా మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను అత్యంత ఆహ్లాదంగా జరిపారు. సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఎన్. సత్యసులోచన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షులు యు. మురళీ కృష్ణ ,న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి లంకా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. మార్పు, స్త్రీ విద్య ప్రాధాన్యత, సమసిపోని సమస్య నాటికలను ప్రదర్శించారు. రుద్రమదేవి ఏకపాత్రాభినయం, సోలో, గ్రూప్ పాటలు, నృత్యాలు, 'చీరకట్టు-మెరిసేటట్టు' ఫ్యాషన్ షో ఆహుతులను ఆకట్టుకున్నాయి. 'భారతీయం'సంస్థ కన్వీనర్ జి. సత్యవాణి, ప్రముఖ రచయిత్రి ఓల్గా ప్రసంగించారు. మహిళ ఉద్యోగుల సంక్షేమంసంఘం ఆధ్వర్యంలో లంకా లక్ష్మీనారాయణను సన్మానించారు. ఈ ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనపరచిన కళాకారులకు, పదవీ విరమణ చేసిన మహిళా ఉద్యోగులకు, క్రీడా, సాంస్కృతిక రంగంలో ప్రతిభకనపరచిన ఉద్యోగులకు , ముఖ్య అతిధులు, వక్తలకు సన్మానం చేశారు. యమధర్మరాజు పాత్రపోషించిన రాధికారాణి స్టార్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. 100 మందికిపైగా ఆమెతో సెల్ఫీలుదిగారు. రుద్రమదేవిగా రాజేశ్వరి ఏక పాత్రాభినయం అలరించింది.సమసిపోని సమస్యనాటిక ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. మార్పు నాటిక సమాజంలో ఇంకా మిగిలిఉన్న రుగ్మతలను పారద్రోలాలనే సందేశంలో అందరినీ ఆలోచింపచేసింది.

– రాజధాని ప్రతినిధి, వెలగపూడి

## ఉగాది పచ్చడి ప్రాముఖ్యత



ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి, షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవములు కటిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి ప్రతీక.

1. బెల్లం –తీపి– ఆనందానికి సంకేతం
2. ఉప్పు/– జీవితంలో ఉత్సాహమ, రుచికి సంకేతం
3. వేపపువ్వు –చేదు– బాధకలిగించే అనుభవాలు
4. చింతపండు–పులుపు–నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులు
5. పచ్చి మామిడి ముక్కలు–వగరు– కొత్త సవాళ్లు
6. మిరపపొడి–కారం – సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులు.

# భవిష్య భారతం

**రాజు.రవి :** రవికి రాజ్యాధిపత్యం రావడం వల్ల రాజకీయాల ప్రాముఖ్యత చాలా పెరుగుతుంది. కులమతవర్గ, వైషమ్యాలు పెరుగుతాయి. ఎవరికివారు వాళ్ళ కులం గురించి, వాళ్ళ మతం గురించి తప్ప సామూహిక ప్రయోజనాల గురించి ఆలోచించరు.ప్రభుత్వ ఆస్తులు, ధనం, గనులు, భూగర్భ సంపద, నదీ సంపద దోచుకోబడుతుంది. దేశ ఆర్థి పరిస్థితి దివాలా తీస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వల్ల చేదు ఫలితాలు ఈ సంవత్సరం తెలుస్తాయి.

**మంత్రి–శని :** రాజ్యాంగ వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎక్కువవుతాయి. ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి స్వార్థం చూసుకునే అధికారులు ఎక్కువవుతారు. అధికారులు తమ బాధ్యతల్ని న్యాయబద్ధంగా నిర్వహించలేరు. నీచ రాజకీయాలు అధికమవుతాయి. నాయకులు హుందాగా ప్రవర్తించరు. వ్యవసాయదారుకు ఒడిదుడుకులు చోటుచేసుకుంటాఇ. వన్యమృగ సంరక్షణకు వాతావరణ కాలుష్యం అరికట్టడానికి, పురాతన పశు సంపద కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరంగా గట్టిచర్యలు తీసుకుంటాయి.

**సేనాధిపతి–శుక్రుడు :** సేనాధిపత్యం శుక్రునికి వచ్చిన కారణం చేత రక్షణరంగం బలపడుతుంది. అద్భుతమైన వ్యూహాలు రచించి శత్రదేశాలకు కొరకరాని కొయ్యగా తయారవుతుంది. దేశం సెక్యూరిటీ రంగంలో స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తారు. చాలా మంది స్త్రీలు ఈ సంవత్సరం ఐ.పి.ఎస్.కు ఎంపికవుతారు. మార్షల్ ఆర్ట్స్, షూటింగ్, డ్రైవింగ్, స్విమ్మింగ్, క్రికెట్, బ్యాడ్మింటర్ క్రీడారంగాలలో బాగా రాణిస్తారు. స్త్రీల మీద దౌర్జన్యాలు, దాడులు ఎక్కువవుతాయి. రక్షించవలసిన వారే స్త్రీలను మోసం చేస్తారు.

**సస్యాధిపతి– చంద్రుడు :** భూముల ధరలు పెరుగుతాయి. కొన్ని చోట్ల వర్షాలు బాగా పడతాయి. కొన్నిచోట్ల పడవు, రైతుల ఆర్థిక బాధలు ఎక్కువుతాయి. పొగాకు పరిశ్రమ దివాలా తీస్తుంది, వాణిజ్య పంటలకు మద్దతు ధర లభించదు. తుపానుల వల్ల వచ్చే వర్షపాతం ఉపయోగపడిన నష్టం కూడా ఏర్పడుతుంది. వేరుశేనగ మంచి దిగుబడి కలిగి ఉంటుంది. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు ఎక్కువవుతాయి. పాలు, వెన్న నెయ్యి ధరలు పెరుగుతాయి.

**ధాన్యాధిపతి – రవి :** అన్నదాన సత్రాలు చక్కగా నడుస్తాయి. చాలా మంది గో పూజ పట్ల, అన్నదానాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. దుంప కూరలు, క్యాబేజీ, క్యారెట్, వేరుశనగ వెల్లుల్లి, ఉల్లిపాయ, జీడిపప్పు, సుగంధద్రవ్యాలు, మెంతులు, మిరియాలు, కొత్తమీర, గోంగూర, మామిడి, నువ్వుల నూనె, వేరుశనగ నూనె అధిక ధరలు కలిగి ఉంటాయి. మోసం చేసే వ్యాపారస్తుల్ని ప్రభుత్వం ఏమీ చేయలేక ప్రేక్షక పాత్ర వహిస్తుంది.

**అర్ఘ్యాధిపతి–శుక్రుడు :** మద్యపాన వినియోగం అధికమవుతుంది. దేశ యువతి ఏదో ఒక మత్తులో ఊగుతుంటారు. డ్రగ్స్ వాడకం గ్రామాలకు కూడా పాకుతుంది. 90 శాతం గంజాయి సిగరెట్లు విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో ఒక బాగమవుతుంది. వ్యభిచారం, స్వామీజీల బాగోతాలు అధికమవుతాయి. ప్రతి విషయంలోనూ స్త్రీల ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది.

**మేఘాధిపతి– శుక్రుడు :** పట్టణాలలో మేఘాలు బాగా వర్షిస్తాయి. పిడుగుపాట్ల వల్ల, వడగాళ్ళ వానవల్ల ప్రాణనష్టం సంభవిస్తుంది. మద్యపాన వినియోగం అధికమవుతుంది. పట్టణాలలో తీవ్ర వర్ష బీభత్సం, వాయు బీభత్సం విషాదానికి కారణం అవుతుంది. ప్రజలలో వ్యసనాలు ఎక్కువుతాయి. దేశానికి వెన్నుముకగా నిలబడాల్సిన యువతి నిర్వీర్యం అవుతుంది.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com